# సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బతుకమ్మ చీరెల పంపిణీ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన


హుజూర్‌నగర్ : వేపలసింగారంలో వంతెనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, అక్టోబర్ 4 : బీఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. దసరా సందర్భంగా ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న బతుకమ్మ చీరెలను పంపిణీ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగ పూట ప్రతి ఒక్క ఆడబిడ్డ ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుక ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్, రైతు బంధు,బీమా, ఆసరా పింఛన్, కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, దళిత బంధు లాంటి 275 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని కొనియాడారు. త్వరలో హుజూర్‌నగర్ మెయిన్ రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం మిస్తామన్నారు. అనంతరం క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనారవి, కమిషనర్ వెంకటేశ్వర్లు ,కౌన్సిలర్లు ఒరుగంటి నాగేశ్వర్‌రావు,గుండా ఫణి కుమారి, రాంగోపి, అట్లూరి మంజుల హరిబాబు ,గాయత్రి భాస్కర్ ,సౌజన్య , కుంట ఉపేంద్ర సైదులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దు

హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతుంటే ప్రతి పక్ష నాయకులు పని కట్టుకొని వాటిని ఆపేందుకు కోర్టులో కేసులు వేస్తున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దుయ్యబట్టారు. మండలంలోని వేపలసింగారంలో రూ.18 లక్షలు, రామాపురం మేజర్ వంతెన రూ.18 లక్షలు, కరక్కాయల గూడెంలో రూ.50 లక్షలతో నిర్మించిన వంతెనలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బూరుగడ్డలో 30 డబుల్ బెడ్రూం ఇండ్లను, 206 ఇంటి స్థలాలను పేదలకు పంపిణీ చేశారు, అనంతరం క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు, ఐదు మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, బతుకమ్మ చీరెలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి చేస్తుంటే కండ్లలో నిప్పులు పోసుకొని అభివృద్ధిని అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. 25 యేండ్లు ఎమ్మెల్యేలుగా ఉన్న వారు చేయలేని పనులను ఎమ్మెల్యేగా తాను గెలిచిన తరువాత చేశామన్నారు. కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, తాసీల్దార్ నాగార్జున రెడ్డి, సీడీపీఓ విజయలక్ష్మి , సర్పంచులు సలీమా రంజాన్ , అన్నెం శిరీష, కీతా జయమ్మ , ఎంపీఓ లావణ్య, బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి , షేక్ అలీ పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధిలో మనమే నంబర్ వన్

మేళ్లచెర్వు : గ్రామాల అభివృద్ధిలో దేశంలో మనమే నంబర్ వన్ స్థానంలో ఉన్నామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో క్రీడాప్రాంగణాన్ని ప్రారంభించి, స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరల పంపిణీలో పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ పందిళ్లపల్లి శంకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వరరావు, జడ్పీటీసీ శాగంరెడ్డి పద్మాగోవిందరెడ్డి, ప్రత్యేకాధికారి శ్రీధర్, తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సూరిసెట్టి బసవయ్య, నాయకులు పాల్గొన్నారు.

### కీతవారిగూడెం బతుకమ్మ చీరెల పంపిణీ


కీతవారిగూడెంలో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి : మండలం లోని కీతవారిగూడెం గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరెలను, విద్యార్థులకు క్రీడాసామగ్రిని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అందజేశారు. కార్యక్రమం లో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, హుజూర్‌నగర్ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, తాసీల్దార్ కవిత, ఇన్‌చార్జి ఎంపీడీఓ వనజ కీతవారిగూడెం సర్పంచ్ కీతా జ్యోతిరామారావు, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, గురువయ్య, నరసయ్య. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదేవిధంగా పొనుగోడులో బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. సర్పంచ్ సరోజిని పాల్గొన్నారు.


గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

మఠంపల్లి, అక్టోబర్ 4 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వర్దాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు పల్లె మట్టయ్య, మాజీ సర్పంచ్ దొండపాటి సరితాకృష్ణయ్య, గ్రామ అధ్యక్షుడు రామచంద్రయ్య, వల్లపుదాసు అంజయ్య, మధు పాల్గొన్నారు.

### నోట్ పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, అక్టోబర్ 4 : పట్టణ పరిధిలోని చింత బండ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జ్యోతి, బట్టు మధు, లయన్స్ క్లబ్ సభ్యులు రామస్వామి, సీతారాంరెడ్డి, లక్ష్మారెడ్డి, విశ్వనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రుణమాఫీ ఖాతాల రెన్యూవల్‌ను త్వరగా పూర్తి చేయాలి

- ఏడీఏ వెంకటేశ్వర్‌రావు

ఆలేరు రూరల్, అక్టోబర్ 4 : పంట రుణ మాఫీ ఖాతాల రెన్యూవల్‌ను త్వరితగతిన పూర్తిచేయాలని ఏడీఏ వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని కొలను పాకలో బ్యాంక్ అధికారులతో ఆయన మాట్లాడారు. ఆలేరు మండలంలో 2,793 బ్యాంక్ ఖాతాల్లో రూ.14,68,34,922 లు ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. ఇందులో 1,793 మంది రైతులు రెన్యూవల్ చేసుకొని కొత్తగా రుణాలను తీసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన రైతులు కూడా బ్యాంక్ అధికారులను సంప్రదించి రుణం తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓ పద్మజ, ఏఈఓ శివకుమార్ పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మత్స్యశాఖ జిల్లా అధికారి రాజారాం


వీర్లచెరువులో చేపపిల్లలను వదులుతున్న మత్స్యశాఖ జిల్లా అధికారి రాజారాం

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 4 : మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మత్స్యశాఖ జిల్లా అధికారి రాజారాం అన్నారు. మండల కేంద్రంలోని వీర్లచెరువులో బుధవారం ప్రజాప్రతినిధులతో కలిసి చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 46 చెరువులు, కుంటలలో 10లక్షల చేపపిల్లలను వదిలినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ, జడ్పీటీసీ నరేందర్‌గుప్తా, ఎంపీడీఓ యాదగిరి, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సంజయ్‌బాబు, సర్పంచ్ జన్నాయికొడె నగేశ్, ఎంపీటీసీ యాస కవిత, ఉప సర్పంచ్ నవ్య, మత్స్య పారిశ్రామిక సంఘం మండలాధ్యక్షుడు ఎద్దు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి

రాజాపేట, అక్టోబర్ 4 : అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఎంపీపీ బాలమణి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించారు. యాదగిరిగుట్ట నుంచి చేర్యాల డబుల్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని, గ్రామాల్లో కోతుల బెడద నివారించాలని పలువురు ఎంపీటీసీలు కోరారు. సమావేశంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతిప్రవీణ్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పాలసంఘాల చైర్మన్లు

### మదర్ డెయిరీపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

- పాల సంఘాల చైర్మన్లు

ఆలేరు, అక్టోబర్ 4 : మదర్ డెయిరీ సంస్థపై కాంగ్రెస్ నాయకుడు బీర్ల అయిలయ్య అసత్య ప్రచారాలు మానుకోవాలని పాల సంఘాల చైర్మన్లు హెచ్చరించారు. బుధవారం ఆలేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో పనిచేసిన చైర్మన్లు లాభాల బాటలో నడిపించారని, ఇప్పుడు ఉన్న చైర్మన్ శ్రీకర్‌రెడ్డి సంస్థను బ్రష్టు పట్టించారని ఇష్టారీతిలో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డి సారథ్యంలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి సహకారంతో మూడు కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు కనబడడం లేదా అని ప్రశ్నించారు. 33 సంవత్సరాలుగా పాల సంఘం చైర్మన్‌గా కొనసాగిన బీర్ల అయిలయ్య ఏ రోజున సంస్థను గట్టెక్కించేందుకు ప్రయత్నం చేయలేదన్నారు. సమావేశంలో పాల సంఘం చైర్మన్లు పసుల సతీశ్‌రెడ్డి, మైలం రంగయ్య, జూడల సురేశ్‌గౌడ్, దార సురేశ్, మధు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమిషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

CHANGE OF NAME
I, KARNATE RAVEENDRA REDDY S/O. KARNATE NAGI REDDY (Previous name) R/o.06-02-1239 Plat No.34, New VT Colony, Nalgonda. 508001. Hence I Changed my name as KARNATI RAVEENDRA REDDY S/o.KARNATI NAGI REDDY (Present).
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా. చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638